పేదలకు వరం సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు అన్నారు . మండలంలో కాజీపాలెం గ్రామానికి చెందిన అప్పికొండ నాయుడు కుమారుడుకు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపి సీఎం సహాయ నిధి నుండి రూ . 10 లక్షల ఎల్ఓసిని మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు . ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం , రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి , యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు , మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్ , లాలం భరత్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు , కాంగ్రేగుల సూర్యనారాయణ , పిఏసిఎస్ చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు .

ఎమ్మెల్యే సారు...! ఎర్రవాయిపై ఎందుకింత చిన్నచూపు

కూటమి ప్రభుత్వం హామీలు నీటి మూటలేనా...?

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా మండలంలోని ఎర్రవాయి ప్రాంతాన్ని ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప అభివృద్ధిలో మాత్రం మండలంలోని కాదు నియోజకవర్గంలోనే వెనుకబడిన ప్రాంతంగా చెప్పుకుంటున్నా నాయకులలో చలనం లేదు. ఈ ప్రాంతంలో కనీసం మౌలిక సదుపాయాల కల్పనలో స్థానిక శాసనసభ్యులు ఏమాత్రం దృష్టి సారించకపోవడం శోచనీయమని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వాణిజ్య కేంద్రమైన అనకాపల్లికి ముఖద్వారం అంటూ గొప్పగా చెప్పుకుంటున్న ఈ ప్రాంతానికి కనీస మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాల కల్పనపట్ల ప్రభుత్వం దృష్టి సారించకపోవడం శోచనీయం. ఈ ప్రాంతం నుండి అనేక మంది నాయకులు పదవులు చేపట్టినప్పటికీ కీలకమైన పదవులు మాత్రం ఇతర ప్రాంతాలకు కేటాయిస్తూ తుమ్మితే ఊడిపోయే పదవులు మాత్రమే ఈ ప్రాంత నాయకులకు ఇస్తూ వారిని ఏమారుస్తూ పార్టీకి ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటూ పబ్బం గడుపుతున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా ప్రభుత్వ పెద్దలలో ఏమాత్రం చలనం లేకపోవడం మండలంలోని ఎర్రవాయి ప్రాంతంపై కూటమి ప్రభుత్వంలో ఉన్న స్థానిక శాసనసభ్యుల వైఖరి ఇట్టే అర్థమయిపోతుంది.

అభివృద్ధి జాడే లేని ఎర్రవాయి ప్రాంతం...

మౌలిక సదుపాయాలకు ఎంత మాత్రం నోచుకో కుండా వెనకబడిన ఈ ప్రాంతం నుండి రోజూ వందల సంఖ్యలో విద్యార్థులు చదువునిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తూ తీవ్ర అవస్థలు పడుతున్నా సరే అధికారులు కానీ నాయకులు కానీ చోద్యం చూస్తున్నారే కానీ ఈ ప్రాంతంలో ఒక్క జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనే ఆలోచన లేకపోవడం ఈ ప్రాంతం పట్ల నాయకుల చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదే ప్రాంతం నుండి చెన్నై, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు కూలి పనులకు వలసవెళ్లిపోతూ తమ పిల్లలను హాస్టల్లో చేర్పించి జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఎన్నో. విద్యా సంవత్సరం ప్రారంభమైతే విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. గతంలో ఇదే మండలంలో విద్యార్థులకు హాస్టల్ సీటు కోసం ఎంత దుమారం చెలరేగిందో మనందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యధికంగా ప్రభుత్వ భూముల సౌకర్యం ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి కనీసం బీసీ హాస్టల్ మంజూరుచేయాలని స్థానిక శాసనసభ్యులు దృష్టి పెట్టకపోవడం విద్యార్థులు భవిష్యత్తు పట్ల ఆయన వైఖరి స్పష్టమవుతుంది. అదేవిధంగా రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఈ మండలంలో ఉన్న వ్యక్తికి కూటమి ప్రభుత్వం కేటాయించినప్పటికీ ఎర్రవాయి ప్రాంతంలో విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షల ప్రిపరేషన్ కొరకు ఉపయోగకరమైనటువంటి గ్రంథాలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫారసు చేసి ప్రతిపాదనలు పంపాలని విద్యార్థులు కోరుతున్నారు. మండలంలోని గత ప్రభుత్వ హయాంలో రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యను ఎన్నికల ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని పెదమదినా, గుణెంపూడి, రాజాం వంటి ప్రాంతాలకు కనీసం అత్యవసర సమయాలలో అంబులెన్స్ కూడా వెళ్లడానికి ఇబ్బంది పడే పరిస్థితి నెల కోవడంతో ఎర్రవాయి ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడంలో తిరోగమనంలో పయనిస్తుందని ఆ ప్రాంత వాసుల ఆందోళన చెందుతున్నారు ఇకనైనా ప్రభుత్వం ఈ ప్రాంతంపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలని ఎర్రవాయి ప్రాంతవాసులు విన్నవించుకుంటున్నారు.

విద్యార్థి మృతికి కారణమైన డావిన్సీ స్కూల్ యాజమాన్యంపై

తక్షణమే చర్యలు తీసుకోవాలి సీపీఐ డిమాండ్

సీపీఐ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి జిల్లా మునగపాక మండలం తిమ్మరాజుపేటలో దావిన్స్ స్కూల్ లో విద్యార్థి మృతికి కారణమైన దావిన్సీ స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఎఐఎస్ఎఫ్ బృందం డిమాండ్ చేసింది. దొరబాబు మాట్లాడుతూ స్కూల్లో ఈత కొలనులో పడి విద్యార్థి మృతిచెందితే పాఠశాల నిర్వాహకులు కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి విద్యతో పాటు భద్రత ఉంటుందని ప్రైవేట్ పాఠశాలలకు పంపితే యాజమాన్యం, పాఠశాల నిర్వహకులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని ఇలాంటి పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మోక్షిత్ చనిపోయి 24 గంటలు అవుతున్న స్కూల్ యాజమాన్యం స్పందించకుండా పరారీలో ఉండడం సిగ్గుచేటని యాజమాన్యం కి పోలీసులు కొమ్ము కాయడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. విద్యార్థి మృతికి కారణమైన విషయంపై తెలుసుకోవడం కోసం విద్యార్థి సంఘం నాయ కులు వెళితే అక్రమ నిర్బంధన చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా మృతికి కారణమైన అంశాలను బయటపెట్టి యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకుని స్కూల్ ను సీజ్ చేసి విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఇలాంటివి తరచూ జరుగుతూనే ఉన్నాయని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి జిల్లాలో ఉన్న స్కూల్స్, కళాశాలను తక్షణమే పర్యవేక్షణ చేసి ఇలాంటివి పునరావతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తిమ్మరాజుపేట డావిన్స్ స్కూల్ లో గురువారం జరిగిన సంఘటనపై ఏఐఎస్ఎఫ్ బృందం సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాబ్జి మాట్లాడుతూ స్కూల్ ఈత కొలనులో పడి విద్యార్థి మృతిచెందితే పాఠశాల నిర్వాహకులు కనీసం తల్లిదం డ్రులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచి ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా మృతి కి కారణమైన అంశాలను బయటపెట్టి యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకుని స్కూల్ ను సీజ్ చేసి విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటివి తరచూ జరుగుతూనే ఉన్నాయని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి జిల్లాలో ఉన్న స్కూల్స్,కళాశాలను తక్షణమే పర్యవేక్షణ చేసి ఇలాంటివి పునరావతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్,జిల్లా నాయకులు అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం : జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.హెచ్.ఆర్.సి) ఆధ్వర్యంలో చోడవరం శివారు ద్వారకా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ నిర్వహించారు. విద్యార్థులకు పెన్, పెన్సిల్స్, రబ్బరు, బిస్కట్లు, చాకొలేట్లు పంపిణి చేశారు. చోడవరం ఎన్.హెచ్.ఆర్.సి ప్రాంతీయ కార్యాలయములో జాతీయ ఛైర్మన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వాహించామని ఛైర్మన్ దేవరపల్లి నవకుమార్ తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని బంగారు భవిష్యత్తు కోసం చిన్ననాటి నుండి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో హెచ్. ఎం. వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర, జిల్లా, ప్రాంతీయ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్యదర్శి, కోఆర్డినేటర్లు, కన్వీనర్లు దేవరపల్లి నవకుమార్, ఆషా, ఫణి, జ్యోతి, జోగా తరుణ్, నాగేష్, నాగేశ్వరరావు, అనిల్ కుమార్, పి.అబ్రహం, మణికంఠ, శివకుమార్, పైడి నాయుడు, చిట్టిబాబు కావ్య ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట వైసీపీ నూతన కమిటీల నియామకం

విశాలాంధ్ర-రోలుగుంట: మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోలుగుంట వైఎస్సార్సీపీ నూతన కార్యవర్గాన్ని పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షునిగా తమరాన వెంకట రమణను నియమించారు. అనుబంధ కమిటీల్లో యూత్ వింగ్‌కు దోసపత్ని రాజు, మహిళా విభాగానికి యర్రంశెట్టి కాంతమ్మ, రైతు విభాగానికి తమటపు సత్యంనాయుడు, బీసీ సెల్‌కు వి.రాము, ఎస్సీ సెల్‌కు వి.కన్నారావు, ఎస్టీ సెల్‌కు బెన్నాస్వామి, మైనార్టీ సెల్‌కు షేక్ హుస్సేన్, స్టూడెంట్స్ వింగ్‌కు బగుడు కిరణ్, పంచాయితీరాజ్ విభాగానికి వి.సన్యాసినాయుడు, ఆర్టీఐ విభాగానికి ఎస్.శ్రీను, వలంటీర్ వింగ్‌కు నిట్టా బాలకృష్ణ, వాణిజ్య విభాగానికి పిచ్చిగోళ్ల సత్యన్నారాయణ, వీవర్స్ వింగ్‌కు చిరుకోటి యర్రయ్య, కల్చరల్ విభాగానికి గొర్లి ఎర్రినాయుడు, సోషల్ మీడియా విభాగానికి ఎ.సురేంద్ర, దేవాంగుల విభాగానికి మరిశా శ్రీను, ఇంటెలెక్చువల్ విభాగానికి తమరాన రాజుబాబు, పబ్లిసిటీ విభాగానికి రేవళ్ల ఈశ్వర్రావును నియమించారు.

రోలుగుంట సూరి సినిమా రిలీజ్ సందర్బంగా సంబరాలు

విశాలాంధ్ర-సబ్బవరం: తపస్సి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై పల్లా చాందిని నిర్మాతగా, అనిల్ కుమార్ పల్లా డైరెక్టర్ గా నిర్మించిన' రోలుగుంట సూరి' సినిమా శుక్రవారం రిలీజ్ సందర్భంగా స్థానిక ఎస్ టి బి ఎల్ సినిమా ధియేటర్ ఎదురుగా అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు చిన గొల్లలపాలెం గ్రామానికి చెందిన నాగార్జున పల్లా సినిమా హీరోగా లోకల్ ఆర్టిస్టులు పల్లా తాతారావు, పల్లా సత్యనారాయణ, ఆరిపాక ప్రసాద్, ఫైటింగ్ మాస్టర్ కోన సంతోష్,నటించడంతో ఆ గ్రామానికి చెందిన ప్రజలు, స్థానికులు, అభిమానులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి శ్రీ కృష్ణుని ఆలయం నుండి ఎస్ టి బి ఎల్ థియేటర్ వరకు ర్యాలీగా తీన్మార్ డప్పులతో,మందు గుండు సామగ్రి, బాణాసంచా ను కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హీరో నాగార్జున పల్లా కు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. హీరో ఎస్ టి బి ఎల్ ధియేటర్ లో సినిమా ను తిలకించి అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రోలుగుంట సినిమాలోని సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు భరణికాన సాయినాథరావు, టిడిపి నేత రోమాల చంద్రశేఖర్, పల్లా రమణ, టి. శేఖర్, వేటూరి గంగరాజు, సంజీవ్, పళ్ళ సన్యాసిరావు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి సేవే గుర్తింపు..!

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్ : యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్. గురువారం క ృషా?పురం గ్రామంలో సర్పంచ్ వర్రే గాంధీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఒక చోట చేరి పక ృతి సహజమైన వాతావరణంలో అల్పాహారం భోజనం చేయడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. కులమతాలకు అతీతంగా. గ్రామస్తులు నిర్వహించే కార్యక్రమం గ్రామ ఐక్యతను సూచిస్తుందన్నారు. అనంతరం బదిలీయిన గ్రామ సచివాలయం సిబ్బందిని శాలువాతో సత్కరించి మెమోటోలు అందచేశారు. పలు సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైసీపీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మండల వైసీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కో ఆప్షన్ సభ్యుడు సిద్ధ నూకేశ్వరరావు, పి యన్న ఆర్ పేట సర్పంచ్ శివ, ములకలపల్లి సర్పంచ్ అప్పలనాయుడు, స్థానిక వైసీపీ నేతలు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దివంగత నేత రామునాయుడు మృతికి సిపిఐ, వ్య.కా.స నేతలు సంతాపం

విశాలాంధ్ర-నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు నర్సీపట్నం బ్యాంక్ వీధిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ బాబు పూలమాలతో నివాళు లర్పించారుతనంతరం మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా ఉన్న దగ్గర నుండి బడుగు బలహీన వర్గాల కోసం కొండపోడు భూములు ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ట్రెజరర్ గా సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అకాలంగా మరణించడం అనేది పార్టీకి వ్యవసాయ కార్మిక సంఘానికి తీవ్రమైనలోటు ఆయన మ ృతికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి సంతాపం రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం తరపున తెలియజేస్తున్నాం. సామాజిక న్యాయం ఆత్మగౌరం కోసం పోరాడుదాం దేశవ్యాప్తంగా దళితులు గిరిజనులు మైనార్టీలపై మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతమైన దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయి వీటి దేశవ్యాప్తంగా పేదలంతా ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు పేర్కొన్నారు దేశవ్యాప్తంగా మహిళలపై మైనార్టీలపై దళితులపై గిరిజనులపై దాడులు హత్యలు అత్యాచారాలు వీటిని పూర్తిగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనకు ఈనెల 18వ తేదీన దేశ వ్యాప్తంగా భాగస్వామి కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు జి రాధాక ృష?, నల్లబెల్లి శ్రీరామమూర్తి , సీనియర్ నాయకులు తాతబ్బాయి, మాజీ సిపిఐ నాయకులు రజక్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు

ప్రజాదర్బార్ లో పప్పల చలపతి రావు..!

విశాలాంధ్ర- యలమంచిలి: యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అర్జీలను స్వీకరించారు. అనంతరం మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శిలు రాజాన రమేష్ కుమార్, దూళి రంగనాయకులు గారు , మండల అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, పీలా తులసిరామ్, లాలం శ్రీ భరత్ , కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు , మాజీ మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, పిఎసిఎస్ చైర్మన్ దేశం శెట్టి వెంకటరమణ, కాంగ్రేగుల సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు ఊడి రామకృష్ణ, బొద్దపు శ్రీనివాసరావు , కరణం రవికుమార్, చోడపల్లి సత్యనారాయణ, జల్లి ఆదిరెడ్డి, చుచ్చుపట్ల గంగాసాయి, యాండ్రా అప్పలనాయుడు, సబ్బి శ్రీనివాసరావు, ఉల్లింగల గోవింద , వార్డు అధ్యక్షులు కర్రెడ్ల మల్లికార్జునరావు, టివియస్ ప్రకాష్, గుమ్మెళ్ల గోవిందరావు, ఆర్ యస్ నాయుడు, దాడి రమేష్, దంట్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ జయంతి

విశాలాంధ్ర -వి.మాడుగుల : మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభాధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పులవర్తి పైడిరాజు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అధ్యక్షోపన్యాసం చేస్తూ భారత ప్రధానమంత్రిగా నెహ్రూ చేసిన సేవలను పేర్కొన్నారు. చరిత్ర ఉపన్యాసకులు రామ్ కుమార్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ పాత్రను అభివర్ణించారు. కళాశాల బిఎ విద్యార్థి చిరంజీవి జ్యోతిక పండిట్ నెహ్రూను చాచా నెహ్రూగా ఎందుకు పిలుస్తారో వివరించారు. బీకాం విద్యార్థి చిరంజీవి శ్రావణి నెహ్రూ స్వాతంత్ర పోరాటాన్ని వివరించింది. బీకాం విద్యార్థి చిరంజీవి సాయి కుమార్ నెహ్రూ జీవిత విశేషాలను వివరించాడు. కళాశాల ఆంగ్ల ఉపన్యాసకులు బి నారాయణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇతర ఉపన్యాసకులు డాక్టర్ వి. అప్పలనాయుడు, కేపీ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసూనాంభ, అపర్ణ, దొర, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటవరట్లలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -కోటవురట్ల: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలల దినోత్సవం పురస్కరించుకొని చాచా నెహ్రూ, సరస్వతి దేవి చిత్రపటాలకు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రామారావు పూల మాలలు వేసి వారోత్సవాలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గ్రంథాలయాల్లో మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, రాజ్యాంగం, మహాభారతం, భాగవతం, దేశ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర -యస్.రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లోని ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలను ఎంపీడీవో పి. మీనా కుమారి, డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ పరిశీలించారు. భీమవరం గ్రామంలోని ఎంపీడీవో పర్యటించి పరిసరాల పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు .అదేవిధంగా గ్రామ అభివ ృద్ధికి తీసుకోవాల్సిన నిర?యాలపై చర్చించారు. తిమ్మాపురం గ్రామంలోని సంపద కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించి మరింత అభివ ృద్ధి చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను యధాస్థితి స్థానంలో ఏర్పాటు చేయాలి

లేఅవుట్లలో స్థలాల కొన్న యజమానుల విజ్ఞప్తి

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలంలోని అరట్లకోట గ్రామ పరిధిలో లేఅవుట్లో వేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను యధాస్థితి స్థానంలో ఏర్పాటు చేయాలని లేఅవుట్లో స్థలాలు కొన్న యజమానులు కోరుతున్నారు. లేఅవుట్లో ఇళ్ళు నిర్మించుకునేందుకు సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చు చేసి 12 విద్యుత్ స్తంభాలు వేయించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పెట్టించినట్లు లేఅవుట్ డెవలపర్ చిక్కాల శ్రీనివాసరావు తెలిపారు. సుమారు ఏడు సంవత్సరాల క్రితం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వేయించగా నిర్మాణాల చేసుకున్న వారికి రెండు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇచ్చారని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లకు బిల్లులు చెల్లించలేదని విద్యుత్ కనెక్షన్లు తొలగించారని, అయితే విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ కూడా ఎటువంటి అనుమతులు లేకుండా సమాచారం ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు తొలగించారని తెలిపారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇతర ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ అవసరం ఉందని, ప్రస్తుతం ఇక్కడ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కింద విద్యుత్ కనెక్షన్లు లేవని, అవసరమైనప్పుడు తిరిగి ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెప్పినట్లు చిక్కాల శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని గత 20 రోజులుగా విద్యుత్ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలంటే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారని స్థల యజమానులు నడిగట్ల ప్రసాద్, మత్తుర్తి భార్గవ్ కిరణ్, మామిడి గణేష్, గండేపల్లి సత్యనారాయణ, పోసిన బుజ్జి తదితరులు వాపోతున్నారు. ఇప్పటికైనా తొలగించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి, ఇళ్ళు నిర్మించుకునేందుకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ వివరణ కోరగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వినియోగంలోకి లేకపోవటం వల్ల అక్కడ నుంచి తొలగించామని, అక్కడి వారికి అవసరమైతే తిరిగి దరఖాస్తు చేసుకొని, ఫీజులు చెల్లించాలని తెలిపారు.

మాకవరపాలెం మండల టిడిపి మహిళా అధ్యక్షురాలుగా రమణమ్మ

విశాలాంధ్ర -మాకవరపాలెం: మండలంలో బుచ్చన్నపాలెం గ్రామానికి చెందిన రుత్తల రమణమ్మ టిడిపి మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నంలో జరిగిన నియోజక వర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈ భాద్యతను అప్పగించిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మండల టిడిపి అధ్యక్షుడు ఆర్.వై.పాత్రుడు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-నక్కపల్లి: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్ల నెట్వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు."వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ హైవే (ఎన్ హెచ్16) లో శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఎలూరు మరియు విజయవాడ మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు టాటా.ఈవీ , వోల్ట్రాన్ మెగా చార్జర్, శ్రీకాకుళం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, గన్నవరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, రాజానగరం, టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్ అనకాపల్లి వద్ద విశ్రాంతి తీసుకొని చార్జింగ్ చేసుకోవచ్చన్నారు. శ్రీకాకుళం విజయవాడ కారిడార్ వెంబడి ప్రతి స్టేషన్లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

తాళ్ళపాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని, తాళ్ళపాలెం శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. ప్రసాదరావు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం భారత మాజీ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జూనియర్ వెటర్నరీ అధికారి సి.హెచ్.కరుణశ్రీ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు. ఎస్ .ప్రసాదరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జూనియర్ వెటర్నరీ అధికారి సిహెచ్. కరుణశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం వలన విజ్ఞానాన్నీ పెంచుకోవచ్చున్నారు. అంబేద్కర్ గురుకులం పాఠశాల ఉపాధ్యాయురాలు డి. నూకరత్నం, గాయత్రి పాఠశాలు తెలుగు ఉపాధ్యాయురాలు జె. అశ్విని, జిల్లా పరిషత్ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ యం.హరినాథ్ ఈకార్యక్రమంలో పాల్గొనారు. గ్రంథాలయాధికారి కె.జగన్నాథం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన,గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభం మయి ఈనెల 20 వరకు జరుగుతాయన్నారు. వారం రోజులు కార్యక్రమాల గురించి వివరించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వివిధ పోటీలకు పాఠశాల నుండి విద్యార్థులను పంపాలని ఆ యా పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రంలో గ్రంథాలయ పాఠకులు, యువతీ,యువకులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. మధ్యాహ్నం పాఠశాల విద్యార్థులకు లెమన్ ,స్పూన్, స్కిప్పింగ్ ఆటల పోటీలను జిల్లా పరిషత్ హై స్కూల్ క్రాఫ్ట్ టీచర్ పి. సూర్యకుమారి నిర్వహించారు.

ఉల్లాసంగా కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-కే కోటపాడు : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలతో మండలంలో ఉన్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం వన సమారాధన నిర్వహించారు. ఈ మండలం దాలివలస లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిషత్ రెవెన్యూ సచివాలయ ఉద్యోగులు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ ఎన్నో పనుల వత్తిడితో ఉద్యోగులు సతమతమవుతుంటారని, కార్తీక వన సమారాధన పేరుతో ఒక్కరోజు అందరూ ఒకే చోట కలిసి ఉల్లాసంగా గడపడం మంచి పరిణామమని అన్నారు. అందరూ ఉద్యోగులు హోదాలను మరిచి ఉత్సాహంగా గడపడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రకాల ఆటలు పాటలు డాన్సుల్లో పాల్గొన్న ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.

సబ్బవరంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక గ్రంథాలయ అధికారి వి.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ -2 ఎం. జె. రవీంద్రబాబు, గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు ముఖ్యఅతిధులు గా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి, గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఎం.జె.రవీంద్రబాబు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని పాఠశాల విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు . గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని,వాటిని విద్యార్థులు ఉపయోగించుకొని విజ్ఞానవంతులు కావాలన్నారు . గ్రంథాలయ అధికారి వి. శిరీష మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. గ్రంథాలయంలో నిర్వహించే వ్యాసరచన ,చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జ్, రంగవల్లులు, తదితర పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కొల్లి కృష్ణ,ఉపాధ్యాయులు ఎస్.ఎం. విజయప్రియ, వి కె వి లక్ష్మి, ప్రసాద్,ఆర్ .నాగేశ్వరి, బేబీరాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
నర్సీపట్నంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
ముఖ్య అతిథులుగా స్పీకర్ సతీమణి కౌన్సిలర్ పద్మావతి, టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభో త్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు సతీమణి 25వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటగా, పద్మావతి పతాకావిష్కరణ చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమావేశంలో భాగంగా, జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పద్మావతి గారు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ఇంత చక్కగా అభివృద్ధి చేసిన పి. దమయంతి గారిని, ఆమె భర్తను అభినందించారు. తన పేరు మీదగా గ్రంథాలయానికి 100 పుస్తకములను అందిస్తానని ప్రకటించారు. పర్స నాలిటీ డెవలప్మెంట్కు గ్రంథాలయాలు చాలా చక్కగా ఉపయోగపడ తాయని, అందువల్లే విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 తలుపులు గారు, ఎంఈఓ-2 నాగేంద్ర, విశ్రాంత గ్రంథాలయ అధికారి కే. త్రిమూర్తులు రెడ్డి, వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, బీడీసీ ఉద్యోగులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు...

విశాలాంధ్ర-చోడవరం: స్తానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా శుక్రవారం శాఖా గ్రంథాలయం 58వ వారోత్సవాలు ప్రారంభం చేశారు. గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభ మైన ప్రారంభమైన వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని, పుస్తకం ఓ మంచి నేస్తమని తెలిపారు. ఇంచార్జి గ్రంథాలయాధికారిణి ఎం ఎస్ ఎల్ జోగేశ్వరి అధ్యక్షతన గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, సర్పంచ్ బండి నూకాలమ్మ, కొట్టాపు రూపాదేవీ, ఎంపిటిసి చిన్న, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ టీ. శ్రీను, వార్డ్ మెంబర్, పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, సిరిపురపు రమేష్, నానుబిల్లి శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తానవరపు రమణ , రిటైర్డ్ టీచర్, ఉపాధ్యాయుల శ్రీనివాస్, జ్యోతిరావు పూలె ఉపాధ్యాయులు, విద్యార్థినులు అధికారులు పాల్గొన్నారు.

16న చోడవరం లో బ్రాహ్మణుల ఆత్మీయ కలయిక
కార్తిక వన సమారాధన.....

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16న కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కందర్ప కృష్ణమూర్తి (కిష్టప్ప), అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. చోడవరం నుండి చీడికాడ రోడ్డులో గల చైతన్య బి.ఈడి కాలేజీ ప్రాంగణంలో బ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బ్రాహ్మణ బంధువులందరూ కార్తీక వన సమారాధనలో సాంప్రదాయ రీతిలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు దూర ప్రాంతాల వారికి వృద్ధులకు ఆటో సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శ వింజమూరి శంకర్, కోశాధికారి కందర్ప సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

మాకవరపాలెం లో గ్రంథాలయాల వారోత్సవాలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక గ్రంథాలయ అధికారి వి.చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శుక్రవారం భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.సుందరరావు మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు, వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.నారాయణరావు, లలిత కళాక్షేత్ర వ్యవస్థాపకులు పి.రంగరాజు, ఆదినారాయణ, శేషగిరిరావు, రత్నమాల, బి.వి.సత్యనారాయణ, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదఉప్పలం లో ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర-యస్ .రాయవరం :మండలంలో పెద ఉప్పలం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .తుని మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం లో డాక్టర్ విహారి, డాక్టర్ కే .మంగ లక్ష్మి లు సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు .బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల చాచా నెహ్రూ పుట్టినరోజు -చిల్డ్రన్స్ డే సందర్భంగా కళాశాల లో ప్రిన్సిపాల్ పి.శిరీషా రాణి మరియు జాతీయ సేవా పథకం అధికారి పి. పి. సి. హెచ్. వర ప్రసాద్ ఆధ్వర్యంలో 136 చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీషారాణి మాట్లా డుతూ విద్యార్థులు బావి భారతపౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చాచా నెహ్రూ కలలు కన్నా నవభారత నిర్మాణ సమాజాన్ని స్థాపించడం లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థుల కు వ్యాస రచన పోటీలు నిర్వహించి,గెలుపు పొందిన విద్యార్థులు కు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని గోటివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోండా శేషుకుమారి సత్యారావు,ఉప సర్పంచ్ దుర్గాప్రసాద్ , నీటి సంఘం అధ్యక్షుడు సాలాపు సూరిబాబు, వార్డ్ మెంబర్ సాలాపు సత్యారావు,విరోధి శ్రీను, గ్రామ అధ్యక్షులు బోండా అప్పలనాయుడు,అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

మొగిలిపురం మండల పరిషత్తు పాఠశాలలో బాలల దినోత్స వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని మొగలిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాచా నెహ్రూ పుట్టినరోజు, జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు జనసేన నాయకుల ఆధ్వర్యంలో బాలల దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ నాయకులు మేడపాటి రాము, తమరాన సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యులు ఉగ్గిన రాము, గండి కిషోర్, గండి కుమార్, బైలపూడి లక్ష్మణ,ఉదయ్ శంకర్,శ్యామ్, శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులతో డి.ఎల్.డి.ఓ. నాగలక్ష్మి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో పారిశుధ్యం, ఇంటి పన్నులు వసూళ్లు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ తదితర వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా మళ్లీ జోగాకే పట్టం....

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి మళ్లీ జోగా కొండబాబు కే వరించింది ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులుతో నియోజకవర్గ ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్న సందర్భంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిరంతరం ప్రజలతో మమేకమవుతూ పార్టీ నాయకుల సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు నడుస్తున్న జోగా కొండబాబుకి పార్టీ అధ్యక్ష పదవి మరొకసారి కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఘనంగా శ్రీ దుర్గాంబ పిఎసిఎస్ లో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక శ్రీ దుర్గాంబ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో శుక్రవారం 72 వ సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు బాబు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ దుర్గాంబ పిఎసిఎస్ సహకార సంఘ అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాంబ పిఎసిఎస్ డైరెక్టర్లు బొబ్బరి కన్నారావు, పల్లా తాతారావు, టిడిపి సీనియర్ నాయకులు, పౌల్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ భరణికన బాబురావు, కోరాడు శ్రీను ఇతర సభ్యులు, సంఘ సీఈవో గొంప రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పాయకరావుపేట : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పాయకరావుపేట శాఖా గ్రంధా లయంలో ఘనంగా ప్రారంభయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పతాక ఆవిష్కరణ నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు, పెంకె గోవిందు, వేముల వెంకటేశ్వరరావు, ఆర్.వి.రత్నం, అచ్యుతరావు, వెంకటేశ్వరరావు, గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు ను మండలంలోని పాల్తేరు గ్రామంలో పాయకరావుపేట పిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజబాబు ఆధ్వర్యంలో పూలదండలు, శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, వైస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి, ఎంపిటిసి మాకినీడి చిట్టిబాబు, వేములపూడి అప్పారావు, కొంకిపూడి రమేష్, దేవవరపు కన్నారావు, ఇసరపు అప్పలరాజు, సిద్దా సుబ్రహ్మణ్యం, గణసాల గంగేశ్వరరావు, బుద్దాల శ్రీను, కొంకిపూడి రామకృష్ణ, అనిశెట్టి శ్రీను, ఇసరపు తాతారావు, పక్కుర్తి రమణ, ప్రగడ వీరబాబు, బుద్దాల వీరబాబు, కడింపల్లి కన్నారావు, పెదకాపు గోపి, ఇసరపు సత్తిబాబు, బుద్దాల బాబ్జి పాల్గొన్నారు.

నారాయణలో చిల్డ్రన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర -అనకాపల్లి: స్థానిక నారాయణ ఈఎన్ సిఎస్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ వేడుకల్లో చిన్నారుల ఆనందంతో స్కూల్ ప్రాంగణం సందడి నిండిపోయింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలు, పాటలు, నృత్యాలు, నాటికలతో వేడుకను ప్రత్యేకంగా మార్చారు. ప్రిన్సిపల్ కె.రాజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ అతిథులు డీజీఎం. హనుమత్ రావు, ఏజీఎం. శ్రీవరమ్, ఆర్ఐ. రవికుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ వేడుక విజయవంతంగా జరగ డానికి హైస్కూల్ కోఆర్డినేటర్ మహాలక్ష్మి నాయకుడు, ప్రైమరీ కోఆర్డినేటర్ నజిని, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ గ్రేసీ పర్యవేక్షణలో గురువులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. చివరగా ప్రిన్సిపల్ నిర్వాహకులు అందరి సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- అచ్యుతాపురం: అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను శుక్రవారం రిటైర్డ్ హెడ్మాస్టర్ కే కుసుమ కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని పాఠశాలలో నేర్చుకున్న విద్యతో పాటు గ్రంథాల యంలో జ్ఞానాన్ని , స్ఫూర్తిని కలిగించే పుస్తకాలు ఏకాగ్రతతోచదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు . గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను గ్రంథాలయాధికారి ఎల్ వి రమణ వివరించారు . ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట గ్రంథాలయాధికారి డి కోటేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి శైలజారాణి , అచ్యుత విద్యాసంస్థల ఏవో వై బంగారరాజు , శివకృష్ణ, నరేంద్ర , రాజేష్ , విద్యార్థులు పాల్గొన్నారు .

నర్సీపట్నంలో విజయవంతంగా పూర్తయిన టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

విశాలాంధ్ర-నర్సీపట్నం: తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం నర్సీపట్నంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సుమారు 1800 మంది కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో మండల కమిటీలు, మండల అనుబంధ కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, మున్సిపాలిటీ వార్డు కమిటీల సభ్యులు ఉన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ గా చింతకాయల రాజేష్, కార్యదర్శిగా లాలం మురళి కృష్ణ, నర్సీపట్నం మండలం సుకల అప్పల నాయుడు, మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా ఆర్ వై పాత్రుడు, నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గొలుగొండ అధ్యక్షులు తారక వేణుగోపాల్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , జిల్లా జనరల్ కార్యదర్శి లాలం కాశీ నాయుడు పాల్గొన్నారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని బత్తుల తాతయ్య బాబు అన్నారు. టీడీపీ కార్యకర్తగా కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ వివరించాలని కోరారు. మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.?అయ్యన్నకు వెన్నుదన్నుగా నిలిచారు: జ్యోతుల నవీన్అనంతరం జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ ఎన్ని జన్మలెత్తినా మర్చిపోలేనని అన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనలో అయ్యన్న గారికి వెన్నుదన్నుగా ఉన్న మీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా తప్పు చేస్తే నేరుగా చెప్పే ఏకైక వ్యక్తి అయ్యన్న గారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు కార్యకర్తల కోసం ఆలోచించే అరుదైన వ్యక్తి విజయ్ అని, రాబోయే రోజుల్లో మీకు నాయకుడిగా వచ్చే వ్యక్తి విజయ్ అని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీకి నియోజకవర్గంలో ఎదురుండే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

విజయ్ మాట్లాడుతూ, కొంతమందికి పార్టీలో ఒక్కోసారి ప్రాధాన్యత లేకున్నా అందరూ పార్టీకి కట్టుబడుతున్నారని ప్రశంసించారు. తాను సీటు కోసం మూడు దఫాలుగా ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదని, అయినా ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా బయటపడ్డ దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రస్తుతం పార్టీ పదవులు రాని నాయకులు ఉంటే, వారికి తదుపరి అవకాశం వస్తుందని, ఈ విషయాన్ని అందరూ గమనించుకోవాలని సూచించారు. మన నాయకులు లోకేష్ ముందుగా కార్యకర్తల గురించే మాట్లాడతారని అన్నారు. గతంలో అయ్యన్నపాత్రుడుని గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టే సమయంలో లోకేష్ తమ కుటుంబానికి భరోసా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. గత ఎన్నికల్లో కష్టపడ్డ వారందరినీ సత్కరించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసి నెలకు ఒక్కసారైనా కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. ఇటీవల పార్టీలో చేరిన నాయకులను కలుపుకు తీసుకెళ్లాల న్నారు. పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచిన వారిని క్షమించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. కార్యకర్తలకు అన్ని విధాల తమ కుటుంబ సభ్యులంతా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. తనకు గత ఎన్నికల్లో ఇతర ప్రాంతంలో పోటీకి అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించానని, మన కార్యకర్తల మీద ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్) పద్ధతికి నిర్ణయిస్తే, దాన్ని ప్రైవేట్కు ఇస్తున్నట్టు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్ ఎమ్ సి అనుమతి లేకుండా మాకవరపాలెం వద్ద నిర్మాణం చేస్తున్న కాలేజీకి, రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన జీవోను చూపించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల నేపథ్యంలో నిర్మాణం ప్రారంభించి మొక్కుబడి తంతు చేశారని విమర్శించారు. కేవలం కార్యక్రమం కోసమే మెడికల్ కాలేజీపై ఆందోళన చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ గారు పిలుపునిచ్చారు.